తెలుగు దినపత్రిక

సూర్యోదయ వార్త

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 25 | శుక్రవారం16.10. 2026 | పేజీలు :4 | వెల: 2

న్యాయవ్యవస్థను ఎవరూ బెదిరించలేరు!



- న్యాయస్థానంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు ఫలించవు
- ఇండియా కూటమి నిరసనలపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు
- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై సుప్రీంకోర్టులో విచారణ

ఆసియా పతక విజేతలతో మోదీ భేటీ


- 85 పతకాలతో భారత్ సత్తా.. విజేతలకు ప్రధాని అభినందనలు
- మహిళా అథ్లెట్ల ఖాతాలో 38 పతకాలు.. 11 స్వర్ణాలు
- 44 ఏళ్ల తర్వాత మహిళల హాకీ జట్టుకు స్వర్ణం
- కొత్త ఛాంపియన్లు, రికార్డులే లక్ష్యంగా క్రీడాకారులకు పిలుపు



ఇమ్రాన్ ఖాన్‌కు షాక్..

28లోగా దేశం విడిచి వెళ్లాలని ముంబై పోలీసుల ఆదేశం

- భారత పౌరుడు కాకపోయినా నిరసనలో పాల్గొన్నందుకు చర్యలు
- ఎన్నికల కమిషనర్‌కు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో పాల్గొన్న ఇమ్రాన్
- ఆయన అమెరికా పౌరుడని, ఓసీఐ కార్డు హోల్డర్ అని సమాచారం



ఎల్‌నినో చాలా తీవ్రమైంది!



ఎదుర్కొనేందుకు కార్యాచరణ ప్రణాళిక

- నీటిని, విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలి
- రైతులు, ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలి
- ఎంత ఖర్చయినా విద్యుత్ కొనుగోలు చేస్తున్నాం
- వచ్చే సీజన్లో రైతులు వరి పంట వేయొద్దు
- తాగునీటికే క్లిష్టమైన పరిస్థితి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రస్తుత ఎల్‌నినో గతంలో ఎన్నడూ లేనంత తీవ్రంగా ఉందని, ఈ ప్రకృతి విపత్తును ఎదుర్కొనేందుకు ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వానికి సహకరించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సచివాలయంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో సాగు, తాగునీటితో పాటు విద్యుత్ కొరత పర్వదేలా క్లిష్ట పరిస్థితులు తలెత్తుతున్నాయని హెచ్చరించారు. అక్టోబర్‌లో ఉండాల్సిన సాధారణ ఉష్ణోగ్రతలు కాకుండా మార్చి మాసపు ఎండలు కాయడం, విద్యుత్ డిమాండ్ అకస్మాత్తుగా 20 వేల మెగావాట్లకు చేరుకోవడం తీవ్రతకు నిదర్శనమని తెలిపారు.

హైదరాబాద్, అక్టోబర్ 15: ప్రస్తుత ఎల్‌నినోను ఎదుర్కొనడానికి అందుబాటులో ఉన్న మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో చర్చించి ఒక కార్యాచరణను రూపొందించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇది గతంలో వొచ్చిన ఎల్‌నోలకంటే తీవ్రమైందన్నారు. నీటికొరత ఏర్పడే పరిస్థితి వున్నదని శాస్త్రవేత్తలు హెచ్చరించిన నేపథ్యంలో ఈ ప్రకృతి విపత్తును ఎదుర్కొనేందుకు ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సాగు, తాగునీటి కొరతతో పాటు విద్యుత్ కొరత కూడా ఏర్పడుతోంది. వానాకాలంలోనే ఆరుతడి పంటలు వేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశామని గుర్తుచేశారు. రాష్ట్రంలో 13 లక్షల ఎకరాల్లో వరి కాకుండా ఇతర పంటలు వేశారు. 56 లక్షల ఎకరాల్లో వరి పంట వేశారు. అక్టోబర్ నెలలో 15 వేల మెగావాట్లు ఉండాల్సిన విద్యుత్ డిమాండ్ 20 వేల మెగావాట్లకు పెరిగింది. అంటే అదనంగా 5 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ పెరిగింది. రాష్ట్రంలోని 30 లక్షల పంప్‌సెట్లు ఆన్ అయ్యాయి. మార్చిలో ఉండాల్సిన ఉష్ణోగ్రత అక్టోబర్‌లో ఉంది. డిప్యూటీ సీఎం భట్టి, విద్యుత్ శాఖ అధికారులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేయడం ద్వారా విద్యుత్ శాఖ మంత్రి, అధికారులు చిత్తశుద్ధిని



రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం?

- ఎల్‌నినో ప్రభావంతో ఎండిపోయిన పంటలకు ఆర్థిక సాయం?
- తీవ్ర వర్షాభావంతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కసరత్తు
- శుక్రవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం
- జిల్లాల వారీగా పంట నష్టంపై సమీక్ష.. పరిహారంపై తుది నిర్ణయం?
- కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు కోరేందుకు ప్రతిపాదనలు
- సర్వే పూర్తయ్యాక రైతుల ఖాతాల్లో నేరుగా పరిహారం జమ చేసే ప్రణాళిక



కరువుకు కాంగ్రెస్ కారణమా?

కాంగ్రెస్ వల్లే రాష్ట్రంలో కరువు వచ్చిందంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతిపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

- బీఆర్ఎస్‌పై రేవంత్ ధ్వజం
- విదేశాల్లోనూ ఎల్‌నినో ప్రభావం.. అక్కడ కూడా కాంగ్రెస్ ఉందా?
- కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టారని ఆరోపణ
- సాగునీటి, విద్యుత్ ప్రాజెక్టుల్లో భారీ అవినీతి జరిగిందని విమర్శ
- బహిరంగ విచారణకు సిద్ధం..
- అసెంబ్లీ చర్చకు రావాలని సవాల్

భార్య ఘాతుకం!

నిద్రలోనే భర్తపై పెట్రోల్ పోసి నిప్పు..

- వివాహేతర సంబంధం అనుమానంతో రగిలిన కుటుంబ కలహాలు
- నారాయణపేట జిల్లా మద్వార్ గ్రామంలో దారుణ ఘటన

సీఎంవోలో 15 శాతం కమీషన్ దందా!

రేవంత్ సర్కారుపై కేటీఆర్ సంచలన అవినీతి ఆరోపణలు

- ప్రతి ప్రాజెక్టులో కమీషన్లు డిమాండ్ చేస్తున్నారని విమర్శ
- నిర్మాణ సంస్థ ఎండీ రాసినట్లు చెబుతున్న లేఖ విడుదల
- రేడియల్ రోడ్డు టెండర్లలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపణ



24 లక్షల ఎకరాల అటవీ భూమి ఏమైంది?

ప్రభుత్వాన్ని నిలదీసిన బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



సింగరేణిని దెబ్బతీసింది బీఆర్ఎస్సే!

సింగరేణిలో 18 గనులను మూసివేసి 40 వేల మంది కార్మికుల జీవితాలను రోడ్డున పడేసిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. సింగరేణి విషయంలో ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారని, పదేళ్ల అధికారంలో గనుల వేలంపాటలో పాల్గొనకుండా సింగరేణికి అన్యాయం చేసిన మీకు ఈ అంశంపై మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు.



- 18 గనులను మూసేసి 40 వేల మంది కార్మికులను ఆగం చేసింది
- పదేళ్లు సింగరేణికి అన్యాయం చేసి ఇప్పుడు మొసలి కన్నీరు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...

వాజేడు పిహెచ్‌సిలో బతుకమ్మ వేడుకలు..

- ఆటపాటలతో సందడి చేసిన మహిళాలు..
- సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా ఈ బతుకమ్మ...
- వాజేడు పిహెచ్ సీ వైద్యాధికారి. డాక్టర్ యోసీ త....



వాజేడు .ములుగు జిల్లా అక్టోబర్ 15(సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం లో గురువారం బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి వాజేడు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యోసీ త హాజరయ్యారు. ఆశా కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బందితో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని, బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ పండుగ సందడిని మరింత పెంచారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకోవడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వాజేడు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకలు మహిళల్లో ఉత్సాహాన్ని నింపాయి. సంప్రదాయ పండుగల ద్వారా ఐక్యత, సోదరభావం, సాంస్కృతిక విలువలు మరింత బలపడతాయని కార్యక్రమంలో పాల్గొన్న ఆసుపత్రి సిబ్బంది . ఆశా కార్యకర్తలు తెలిపారు.

వెంకటాపురం - వాజేడు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకం

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్

వాజేడు. ములుగు జిల్లా. అక్టోబర్ 15(సూర్యోదయ వార్త)



రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ఉ స్త్రీ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యుల ధనసరి అనసూయ సీతక్క సూచనల మేరకు, గురువారం ములుగు జిల్లా లోని వెంక టాపురం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మండల కేంద్రం లోని సయ్యద్ హుసేన్ నీ ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగింది, అదేవిధంగా వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన కాకర్లపూడి విక్రాంత్ ని ఏకగ్రీవంగా ప్రకటించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ కు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నూతనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నిక అయినా హుస్సేన్ , విక్రాంత్ కు హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ మండలం లోని సీనియర్ – జూనియర్ అనే తేడా లేకుండా రానున్న ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో అన్ని స్థానాలలో గెలిచేలా సమస్వయము తో ముందుకు సాగాలి అని కోరారు..

బంగారు మైసమ్మ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దుర్గమ్మ దర్శనం!



మంగపేట, అక్టోబర్ 15 (సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని కమలాపురం లో ప్రసిద్ధ బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం నవరాత్రుల ఐదవ రోజున అమ్మవారు భక్తులకు దివ్యమైన శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంలో అభయమిస్తూ కటాక్షించారు.ఈ పవిత్రమైన ఐదవ రోజు సందర్భంగా, హైదరాబాద్‌కు చెందిన ర్యాలీ చిన్నయ్య చౌదరి, భవాని తమ కుటుంబ సమేతంగా కమలాపురం చేరుకుని బంగారు మైసమ్మతల్లిని, దుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి, జగన్మాత కృపాకటాక్షాలను పొందారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దివ్యరూపాన్ని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణమంతా అమ్మవారి నామస్మరణతో పవిత్రంగా వెలిగిపోయింది..

రాంపురం గ్రామ పెద్ద తోట నరసింహులు కన్నుమూత

వాజేడు, అక్టోబర్ 15 (సూర్యోదయ వార్త):



ములుగు జిల్లా వాజేడు మండలం రాంపురం గ్రామానికి చెందిన గ్రామ పెద్ద తోట నరసింహులు గురువారం ఉదయం 11 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల గ్రామంలో విషాదం నెలకొంది.తోట నరసింహులు మృతి చెందిన వార్త తెలుసుకున్న గ్రామస్థులు, బంధుమిత్రులు వారి స్వగృహానికి చేరుకొని సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు పలువురు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు.

సకాలంలో రైతులకు విద్యుత్ సరఫరా అందించాలి

విద్యుత్‌శాఖ ఏఈ నియమించాలని,జిల్లా అధికారికి వినతి పత్రం అందజేసిన- గొండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్..

వెంకటాపురం. ములుగు జిల్లా. అక్టోబర్ 15(సూర్యోదయ వార్త)

సకాలంలో రైతులకు విద్యుత్ సరఫరా అందించాలనిగొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వెంకటాపురం మండల కేంద్రం విద్యుత్ కార్యాలయానికి విధుల నిర్వహణలో వచ్చిన జిల్లా అధికారి ఎస్ఈ జె.నరేష్ కి రైతులు సమస్యల పై వివరిస్తూ వినతి



పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పూనెం ప్రతాప్ మాట్లాడుతూ. వెంకటాపురం మండలంలో సబ్-డివిజన్ విద్యుత్ సరఫరా, నిర్వహణ,అసిస్టెంట్ ఇంజనీరింగ్ ఏఈ లేక విద్యుత్ సరఫరా యొక్క పనులకు ఆటంకం కలుగుతుంది.రైతులకు సకాలంలో విద్యుత్ సరఫరా అందడం ఆవేదన వ్యక్తం చేశారు,అలాగే కొత్తగా విద్యుత్ త్రీఫేస్ లైన్ కోసం ఆదివాసి రైతులు డీడీలు తీసి సంవత్సరం కాలం నడుస్తున్న విద్యుత్ సరఫరా అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు.వర్క్ శాంక్షన్లు ఆర్డర్లు తీసుకునే అధికారి లేకపోవడంతో కొత్త త్రీఫేస్ కనెక్షన్లు పనులు నిలిచిపోవడం జరిగింది.రాబోయే రోజుల్లో ఏలినో ప్రభావం తీవ్రంగా ఉండడం వలన అసిస్టెంట్ ఇంజనీరింగ్ ఏఈని వెంటనే నియమించి,రైతులకు విద్యుత్ లైన్లు సకాలంలో అందించాలని కోరారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం...!

శ్రీ రామకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్. బి ఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి. బాడిశ నాగ రమేష్...

మంగపేట. ములుగు జిల్లా. అక్టోబర్ 15(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఎడ్లపల్లి నరసింహారావు బంధువు గరికపాటి సాంబశివరావు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. బాడిశ నాగ రమేష్ సాంబశివరావు



చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధర్యం అందించిన శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బి ఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్ తన వంతుగా కొంత ఆర్థిక సహాయాన్ని ఆ నిరుపేద కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న - భూక్య జంపన్న ..

,మంగపేట, అక్టోబర్ 15(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపూర్‌లో గురువారం బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో 33వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తుగా పాల్గొన్నారు. ఆర్థిక ఇబ్బందులతో కంటి వైద్యం చేయిం చుకోలేని పేదలకు అండగా నిలవాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో కంటి పరీక్షలతో పాటు బీపీ, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహిం చారు.అనంతరం కంటి చూపు లోపం ఉన్న వారికి ఉచిత ఆపరేషన్ కొరకు ప్రత్యేక బస్సులో హైదరాబాద్లోని శంకర ఆసుపత్రికి తీసుకు వెళ్లడం జరిగింది.

కేసీఆర్ కంటి వెలుగు స్ఫూర్తితో పేదలకు వైద్య సేవలు..

ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం తనకు స్ఫూర్తినిచ్చిందని తెలిపారు.పేదలు, వృద్ధులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో గత రెండున్నర సంవత్సరాలుగా ములుగు నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.కంటి వైద్య శిబిరాలతో పాటు విద్యార్థులకు ఆర్థిక సహాయం, కంప్యూటర్ శిక్షణ,నిరుద్యోగ యువతకు జాబ్ మేళాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిం చడం వంటి కార్యక్రమాలను కూడా కొనసాగిస్తున్నట్లు వివరించారు.

జంపన్న చేస్తున్న సేవలతో మళ్లీ కంటి చూపు పొందుతున్నాం.

శిబిరానికి హాజరైన పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి సమస్యలకు సరైన చికిత్స చేయించుకోలేక ఇబ్బందులు పడ్డామని తెలిపారు.ఇలాంటి పరిస్థితుల్లో భూక్య జంపన్న ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం తమకు ఎంతో ఉపయోగప డుతోందని సంతోషం వ్యక్తం చేశారు.జంపన్న ఇలాంటి ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం వల్ల మాలాంటి పేదలకు కంటి పరీక్షలు, అవసరమైన ఆపరేషన్లు ఉచితంగా అందుతున్నాయి. గతంలో కంటి చూపు సమస్యలతో ఇబ్బం దులు పడిన



మాలాంటి వారికి మళ్లీ చూపు పొందే అవకాశం కలుగుతోంది. డబ్బులు ఖర్చు చేయలేని పరిస్థితుల్లో మాకు అండగా నిలుస్తూ, మా జీవితాల్లో వెలుగులు నింపుతున్న జంపన్నకి ఎప్పటికీ రుణపడి ఉంటాం అని లబ్ధిదారులు భావోద్వేగంగా పేర్కొన్నారు.పేదల కష్టాలను అర్థం చేసుకుని, వారి ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వారు తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, రాజకీయాలు కేవలం ఎన్నికలు,పదవులకే పరిమితం కాకూడదని, ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉండటమే నిజమైన ప్రజాసేవ అని స్పష్టం చేశారు. పేదలకు వైద్యం, విద్యార్థులకు చదువు, యువతకు ఉపాధి అవకాశాలు అందించేందుకు తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ ప్రజాసంక్షేమ స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో కొనసాగిస్తూ ములుగు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోపప్పు వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు, నాగ రమేష్, తుక్కని శ్రీనివాస్ కమలాపురం గ్రామ అధ్యక్షుడు,సిద్ధంశెట్టి లక్ష్మణరావు,గోస్కుల లక్ష్మి మండల మహిళా అధ్యక్షురాలు, డీజే రాజేష్,చుక్క రిసార్ట్,పంపాన పార్వతి ఉపాధ్యక్షురాలు,పగడాల వెంకట్ రెడ్డి, గోమాస చందర్రావు, ఎండి జాంగిర్,డాక్టర్ గుడిసేవ నాగేశ్వరరావు,ఆకుల ప్రభాకర్, పాషా,జెట్టి లక్ష్మి,కళ్యాణ్,పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న బాల్య మిత్రులకు ఆర్థిక సహాయం...

మిత్రురాలు డి రజితకు రూ. 55.100 రూపాయలు సాయం..



గోవిందరావుపేట ములుగు జిల్లా అక్టోబర్ 15 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలానికి చెందిన 1989-90 బ్యాచ్ బాల్య మిత్రులు ఆపద లో ఉన్న తోటి మిత్రులకు అండగా నిలిచారు. మిత్రు రాలు డి. రజిత భర్తను. మిత్రుడు సమ్మయ్య కుమా రుడిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలుసుకునీ రూ.55.100 ఆర్థిక సాయం అందించారు. కష్టకాలంలో మిత్రులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయం చేసినట్లు తెలిపారు...

ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమంలో పాల్గొన్న -నాగ రమేష్



మంగపేట, అక్టోబర్ 15.(సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామం లో శంకర హాస్పటల్స్ జంపన్న ట్రస్ట్ సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురు వారం నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భూక్య జంపన్న ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్ ని ఆహ్వానిం చగా వారి ఆహ్వానం మేరకు వారి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా బాడిశ నాగ రమేష్ మాట్లా డుతూ శంకర హాస్పిటల్ జంపన్న ట్రస్ట్ సంయుక్తం గా మారుమూల ప్రాంతా లలో కూడా నిర్వ హించడం వలన ఎన్నో పేద కుటుంబాలకు చెందిన వృద్ధులకు ఎంతో ఉపయోగకరం గా ఉంటుందని , చూపు కోల్పోయిన వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న శంకర హాస్పిటల్ మరియు జంపన్న మనఃస్ఫూర్తి గా అభినందనలు తెలుపుతున్నానని,అదేవిధంగా వీరి సేవలు ఎప్పటికీ అలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పప్పు వెంకట్ రెడ్డి, కమలాపూర్ గ్రామకమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్, సిద్దంశెట్టి లక్ష్మణ్ రావు,మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రూప భద్రయ్య, మునిగేలా సాంబుల్, సోయం ఈశ్వర్, మండల సంతోష్, కొమరం పుల్లారావు, సోషల్ మీడియా వారియర్ మునిగేలా నరేష్,శంకర హాస్పిటల్ సిబ్బంది,పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో యాసంగిలో వరి సాగుకు దూరంగా ఉండాలి!

- తక్కువ నీటితో పండే స్వల్పకాలిక పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి..
- రైతులు ప్రభుత్వ సూచనలు పాటించాలి..

ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు..

ఏటూరునాగారం, అక్టోబర్ 15:(సూర్యోదయ వార్త. ములుగు ప్రకనది)



మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల ప్రకారం రైతులు రాబోయే యాసంగి సీజన్‌లో ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని పంటల సాగుపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు సూచించారు. రాబోయే రోజుల్లో వర్షపాతం తగ్గి, భూగర్భ జలమట్టాలు పడిపోయే అవకాశం ఉన్నందున అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు వంటి తక్కువ నీటితో పండే స్వల్పకాలిక పంటలను సాగు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'రైతు నేస్తం' 110వ ఎపిసోడ్‌లో యాసంగి సాగుపై రైతులకు అందించిన సూచనలను రైతులు పాటించాలని తెలిపారు. నీటి లభ్యత, నేల స్వభావాన్ని బట్టి వ్యవసాయ శాఖ అధికారుల సలహాలతో పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నీటి వనరులను సంరక్షించుకుంటూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడికి రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని చిటమట రఘు కోరారు.

నూతన ఓటు నమోదు కోసం ప్రత్యేక క్యాంపెయినింగ్..

,మంగపేట, అక్టోబర్ 15(సూర్యోదయ వార్త)

– ములుగు జిల్లా మంగపేట మండలం రామచంద్రునిపేట, రమణక్కపేట గ్రామాల్లో గురువారం నూతన ఓటు నమోదు కోసం ప్రత్యేక క్యాంపెయినింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కంచి ఏసు పాదం పాల్గొని అర్హత కలిగిన యువత నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.18 సంవత్సరాలు నిండిన వారు ఫారం-6 ద్వారా నూతన ఓటు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.



రైతుల భూములకు పట్టాలు ఇప్పించాలి..!

- భూముల పత్రాల కోసం ఐటీడీఏ అధికారులకు వినతి..
- రైతుల తరపున వినతిపత్రం అందజేసిన సర్పంచ్ ఈసం జనార్దన్..





ఏటూరునాగారం, అక్టోబర్ 15:(సూర్యోదయ వార్త . ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో ఎస్‌డీసీ, డీడీ అధికారులను ముళ్ళకట్ట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈసం జనార్దన్ గురువారం రోజున కలిసి వినతిపత్రం అందజేశారు. ముళ్ళకట్ట గ్రామ పంచాయతీ పరిధిలోని రాంపూర్ అగ్రహారం గ్రామ రైతులకు గతంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కొనుగోలు పథకం కింద భూములు కొనుగోలు చేసి ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయితే, సదరు భూములకు ఇప్పటివరకు పట్టాలు జారీ కాలేదని పేర్కొన్నారు. రైతులకు సంబంధించిన భూముల ఆధారాలు, కొనుగోలు పత్రాలు, ఇతర దస్త్రాలను అందజేసి, పట్టాల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. రైతుల తరఫున సర్పంచ్ ఈసం జనార్దన్ ఈ వినతిపత్రాన్ని సమర్పించారు...

లింగాల గ్రామపంచాయతీ ఆవరణంలో బతుకమ్మ సంబరాలు..!

- ఆటపాటలతో సందడి చేసిన మహిళాలు..
- ముఖ్యఅతిథిగా హాజరైన లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్ - మొగిలిపల్లి రవీందర్..



తాడ్వాయి .ములుగు జిల్లా అక్టోబర్ 15(సూర్యోదయ వార్త.. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని లింగాల గ్రామపంచాయతీ ఆవరణంలో గురువారం బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్ – మొగలిపల్లి రవీందర్ హాజరయ్యారు. లింగాల గ్రామపంచాయతీ సిబ్బంది. గ్రామస్తులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని, బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ పండుగ సందడిని మరింత పెంచారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకోవడం సంతోషంగా ఉందని సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. లింగాల గ్రామపంచాయతీ ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకలు మహిళల్లో ఉత్సాహాన్ని నింపాయి. సంప్రదాయ పండుగల ద్వారా ఐక్యత, సోదరభావం, సాంస్కృతిక విలువలు మరింత బలపడతాయని సర్పంచ్ మొగులపల్లి రవీందర్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది. లింగాల గ్రామస్తులు. పిల్లలు. మహిళలు. యువత అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

పోడు భూముల్లో కందకాలు తీయడం ఆపాలి

ములుగు డిఎఫ్ వో వికాస్ మీనా కు వినతి పత్రం సమర్పించడం

సిపిఎం నాయకులు.



గోవిందరావుపేట. ములుగు జిల్లా అక్టోబర్ 15 సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మచ్చాపూర్. జారుడు బండలు. సోమల గడ్డ. దేవుని గుట్ట గ్రామాల ఆదివాసుల పోడు భూముల్లో కందకాలు తీయడానికి నిలిపివేయాలని సిపిఎం నాయకులు రత్నం రాజేందర్. చిట్టిబాబు అన్నారు. ములుగు జిల్లా డీఎఫ్ వో వికాస్ మీనా కు వినతి పత్రాన్ని అందజేశారు. 25 ఏళ్లుగా పోడు సాగుతో జీవిస్తున్న భూములను లాక్కోవడం సరి కాదన్నారు. గతంలో పట్టాల కోసం సర్వే చేసిన భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని కందకాల పనులు ఆపాలన్నారు.

దసరా సెలవుల్లో అందుబాటులో ఆధార్ సేవలు

దసరా సెలవుల సందర్భంగా విద్యార్థులకు, సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎంఈఓ కార్యాలయాలు, జూనియర్ కాలేజీల్లో ఆధార్ ఎన్‌రోల్మెంట్ కేంద్రాలను అందుబాటులో ఉంచినట్లు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తెలిపారు. ఇంతవరకు ఆధార్ నమోదు చేసుకోని చిన్నపిల్లల కోసం కొత్తగా ఎన్‌రోల్మెంట్ సదుపాయం కల్పించారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న నిర్బంధ బయోమెట్రిక్ అప్‌డేట్ పూర్తి చేసే వెసులుబాటు ఉంది. యూఐడీఏఐ నిబంధనల ప్రకారం సాధారణ ప్రజలకు అవసరమైన ఇతర ఆధార్ సంబంధిత సేవలు అందించనున్నారు. ఈ ఆధార్ క్యాంపుల వేదికలు, వేళల సమాచారాన్ని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలియజేయాల్సిందిగా ఎంఈఓలను ఆదేశించారు.

ఘనంగా టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

- ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల ఆత్మీయ సమ్మేళనం..
- ఐక్యత, ఆత్మీయతను చాటిన బతుకమ్మ వేడుకలు..



ఏటూరునాగారం, అక్టోబర్ 15:(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని కొమరం భీం గ్రౌండ్ (జనజాతి స్టేడియం)లో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మిక సోదరులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ వేడుకలను ఆనం దోత్సాహాల మధ్య జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు మహిళల ఆటపాటలు, బతుకమ్మల సందడితో ఆహ్లాదకరంగా సాగాయి. పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో పాల్గొన్న మహిళలు సంప్రదాయబద్ధంగా వేడుకలను నిర్వహించారు. పండుగ వాతావరణం అందరిలో ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మిక సోదరుల మధ్య పరస్పర స్నేహభావం, ఆత్మీయత, ఐక్యతను మరింత బలోపేతం చేయడమే ఈ ఆత్మీయ సమావేశం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఉద్యోగ వర్గాలందరూ పరస్పర సహకారంతో ముందుకు సాగుతూ తమ హక్కుల సాధనకు ఐక్యంగా ఉండాలని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల ఐక్యతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. బతుకమ్మ సంబరాలతో పాటు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ద్వారా అందరిలో సోదరభావం, ఐక్యతా స్ఫూర్తి వెల్లివిరిసింది. టీఎస్‌సీపీఎస్‌ఈయూ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని పెంపొందిస్తూ ఉత్సాహంగా కొనసాగింది.

రూ.11.50 లక్షల కరెన్సీ నోట్లతో కొలువుదీరిన మహాలక్ష్మి దేవి!

ఏటూరునాగారం సాయిబాబా ఆలయంలో

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు..

అమ్మవారి 11 చీరలకు రూ.301తో లక్కీ డ్రా..



ఏటూరునాగారం, అక్టోబర్ 15:(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ఏటూరునాగారం శ్రీ సాయిబాబా ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఆధ్వర్యంలో రూ.11.50 లక్షల కరెన్సీ నోట్లతో తయారు చేసిన దండలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించగా, ఆ అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అర్చకులు సూర్యం అయ్యగారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి 108 రకాల నైవేద్యాలను సమర్పించారు. ఉత్సవాలకు విచ్చేసిన భవాని మాలధారులు, భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజూ మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం అల్పాహారం అందిస్తున్నారు. అమ్మవారికి అలంకరించిన 11 చీరలను వేలం వేయకుండా, ఒక్కొక్కరికి రూ.301 చొప్పున లక్కీ డ్రా నిర్వహించి విజేతలకు అందించాలని ఆలయ కమిటీ నిర్ణయించింది. ఈ నిర్ణయంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. లక్కీ డ్రాలో పాల్గొనదలచిన భక్తులు ఆలయ కమిటీని సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. –సంప్రదించాల్సిన నంబర్: 944130466 1ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, సభ్యులు యాదగిరి, సతీష్, వెంకట్రావు, వేణుమాధవ్, నూతి ప్రణయ్, లక్ష్మణ్, తిరుపతి, భవాని మాలధారులు, ఇతర భక్తులు పాల్గొన్నారు.



శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా దుర్గామాత తల్లి..



మంగపేట. ములుగు జిల్లా అక్టోబర్ 15 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా మంగపేట మండలం బోర్ నరసాపురం గ్రామ సమీపంలోని గౌరారం వాగు ఒడ్డున స్వయంభుగా వెలసిన శ్రీ కనకదుర్గమ్మ తల్లి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం 5వ రోజు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి సిద్ధ బత్తిని చంద్రకళ– నాగ పని కుమార్ పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం అమ్మవారికి ఆలయ పూజారి మానుపల్లి వేణు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మానుపల్లి వేణు స్వామి. అమ్మవారి విగ్రహ దాత. జనగం. నీదియ. భవాని స్వాములు. పల్లపు. హరీష్. కుంజ. సురేష్ నాగచైతన్య. శివశంకర్. రోహిత్. చంద్రశేఖర్.. కీర్తి. ధనలక్ష్మి. దుర్గ. జంపన్న తదితరులు పాల్గొన్నారు..

ఉద్యోగుల ఐక్యతనే టీజీఈజేఏసీ బలం



రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యోగులకు స్వేచ్ఛా వాతావరణం వచ్చిందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. గత పదేళ్ల ప్రభుత్వంలో పరిష్కారానికి నోచుకోని ఎన్నో సమస్యలను ఈ ప్రజా ప్రభుత్వంలో పరిష్కారం చేసిన ఘనత తెలంగాణ ఉద్యోగుల జేఏసీకే దక్కుతుందన్నారు. దీనికంతటికీ ప్రధాన కారణం మన ఉద్యోగుల జేఏసీలోని ఐక్యతనేనన్నారు. ఐక్యతతో ఉంటే భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధించుకోవచ్చని.. ఇదే ఐక్యతతో ముందుకు సాగుదామని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం వరంగల్‌లో ఉద్యోగులతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. జేఏసీ నేత ఇక్బాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్, జేఏసీ నాయకులు విచ్చేసి మాట్లాడారు.

ఉద్యోగుల సంక్షేమమే టీజీఈజేఏసీ లక్ష్యం..

రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగి సంక్షేమమే లక్ష్యంగా టీజీఈజేఏసీ పని చేస్తుందని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఒకవైపు ఉద్యోగుల హక్కుల కోసం ప్రభుత్వంతో కొట్లాడుతూనే.. మరోవైపు అదే ప్రభుత్వంతో సఖ్యతగా ఉంటూ మన జేఏసీ ఎన్నో విజయాలను సాధించిందన్నారు. భవిష్యత్తులోనూ మరెన్నో విజయాలను సాధించబోతుందన్నారు. ఇప్పటికే ఉద్యోగులకు రెండు డీఏల విషయంలో మన జేఏసీ సాధించిన విజయమేనన్నారు. ఇదే కాకుండా ఉద్యోగులకు కొత్త ఆరోగ్య పథకం రావడంలోనూ, రూపాయి చెల్లించకుండా వైద్య సేవలు పొందడంలోనూ ప్రభుత్వ పెద్దల సహకారంతో మన జేఏసీ కృషి ఫలితమేనన్నారు.

రాష్ట్రంలో ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకొని ఎన్నో ఉద్యోగుల సమస్యలు ఉన్నాయని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి పేర్కొన్నారు. అందుకోసమే ప్రతి ఉద్యోగి సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకొనేందుకే ఉద్యోగులతో ముఖాముఖి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇక్కడ ఉద్యోగుల నుంచి తెలుసుకున్న ప్రతి సమస్యను ప్రభుత్వం దగ్గరకు తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఇదే సమస్యలపై ప్రభుత్వ పెద్దలకు సైతం సలహాలు, సూచనలు ఇచ్చేందుకు దోహదపడుతాయన్నారు.


పట్టభద్రుల ఎన్నికల్లో సత్తా చాటాలి..

రాష్ట్రంలో ఉద్యోగుల సంఖ్య తగ్గిపోయిందని కొందరు.. వీరి పాత్ర ఏముంటుందని మరికొందరు అంటున్నారని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి గుర్తు చేశారు. వాస్తవానికి ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలను చేరవేయడంలో ఉద్యోగుల పాత్రనే కీలకమైందన్నారు. ఇదే కాకుండా ప్రతి ఎన్నికల సమయంలోనూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కలిపితే చాలా పెద్ద సంఖ్యగానే మారుతుందన్నారు. అందుకే త్వరలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు ప్రతి ఉద్యోగి ముందుగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇదే కాకుండా కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులను సైతం ఓటరుగా నమోదు చేయించాలని కోరారు.

కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులు ఎస్.రాములు, కె.మహిపాల్‌రెడ్డి, బాణాల రాంరెడ్డి, రమేష్ పాక, పూల్‌సింగ్ చౌహాన్, కృష్ణుడు, గరికె ఉపేంద్రరావు, హబీబుద్దీన్, ఉపేందర్, శ్రీకాంత్‌గౌడ్, బాణాల రాంరెడ్డి, వర్రె భిక్షం, కె.రేణుక, బుచ్చయ్య, వై.కుమార్, అజీజ్, సుదర్శన్‌గౌడ్, రాజేశ్వరరావు, మురళీ, శ్రీనివాస్, కృష్ణంరాజు, తిరుపతి, వేణు, అర్జున్ మల్లారం, శిరీషారెడ్డి, బుచ్చిబాబు, నర్సమ్మ, కె.సతీష్, పులిరాజు, మహేంద్ర, హరిప్రసాద్, సర్వేశ్వర్, లక్ష్మయ్య, నాగరాజు, చిరంజీవి, వెంకటనరసింహారెడ్డి, శ్రీనివాస్, వినోద్‌కుమార్, గిరిబాబు, వీరయ్య, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...

రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రామాయణ



బాలీవుడ్ నుంచి మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో ఒకటి రామాయణ దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రం 45కి పైగా భాషల్లో విడుదల కాబోతుంది. ఇక ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించబోతుండగా.. సాయిపల్లవి సీత పాత్రలో నటిస్తుంది. రావణుడిగా కన్నడ స్టార్ హీరో యష్. హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవి దూబే తదితరులు నటించబోతు న్నారు. అయితే ఈ సినిమాలో తన పాత్రకు సంబంధించి తాజాగా ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు నటుడు సన్నీడియోల్. ఈ చిత్రంలో హనుమంతుడి పాత్ర పోషిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ రోల్ చాలా సరదాగా అల్లరిగా ఉండడంతో పాటు- ఉత్సహాంగా ఉంటుందని సన్నీ తెలిపాడు. నా పాత్రకు సంబంధించి త్వరలోనే షూటింగ్ ప్రారంభంకానుంది. ఇలాంటి పాత్రలు చాలా సవాలుతో కూడుకున్నవని అందులో పూర్తిగా లీనమై నటించాలని సన్నీ అభప్రాయపడ్డారు. ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ అనుభూతిని పంచడానికి చిత్రబృందం నిరంతరం శ్రమిస్తోందని ఆయన తెలిపారు. హాలీవుడ్ సినిమాల స్థాయికి ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమాను రూపొందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రామాయణం లాంటి మహాకావ్యాన్ని ఎన్నిసార్లు తెరకెక్కించినా కొత్త గానే ఉంటుందని, ఈ సినిమాతో ప్రపంచమంతా రామాయణం గొప్పతనాన్ని మరోసారి తెలుసుకుంటుందని సన్నీ డియోల్ ధీమా వ్యక్తం చేశారు

ఎన్టీఆర్‌తో కార్తికేయ సినిమా








మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎప్పటినుండో ఓ కథ రెడీ చేస్తున్నారు. అదే లార్డ్ కార్తికేయ సుబ్రహ్మణ్య స్వామి కథ. ఈ సినిమాకు గాడ్ ఆఫ్ వార్ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్లు వార్తలు ఎప్పటినుండో వినిపిస్తున్నాయి. అయితే ఈసినిమాను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో చేస్తున్నట్లు లాంగ్ బ్యాక్ ఒక అనౌన్స్ మెంట్ కూడా ఇచ్చారు. హ్యాట్రిక్స్ హిట్స్ తర్వాత అల్లు అర్జున్- త్రివిక్రమ్ కాంబోలో ఒక భారీ మైథలాజికల్ చిత్రానికి శ్రీకారం చుట్టారు. కాని పుష్ప హిట్ తర్వాత త్రివిక్రమ్ సినిమా నుండి బన్నీ స్టెప్ అవుట్ అయ్యాడు. ఆ ప్లేస్ లోకి జూనియర్ ఎన్టీఆర్ వచ్చి చేరాడు. భారీ విజువల్స్, గ్రాండ్ సెట్స్, గ్లోబల్ స్టాండర్డ్స్‌తో రూ.1000 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమా ఉంటుందని ఇండస్ట్రీ సర్కిల్స్ లో వినిపించింది. త్రివిక్రమ్ మార్క్ షార్ప్ డైలాగ్స్, మైథలాజికల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాను ప్రపంచ స్థాయి ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందించనున్నారని టాక్ నడిచింది. అయితే ఇటీవల ఈ కథ మళ్లీ అల్లు అర్జున్ కాంపౌండ్ లోకి వచ్చిందని బాలీవుడ్ నుండి ఫీలర్లు వదిలారు. దాంతో ఈ సినిమాపై గందరగోళం నెలకొంది. తాజాగా సితార నాగవంశీ అనగనగ ఒక రాజు ట్రైలర్ ఈవెంట్ లో మాట్లాడుతూ' కాలర్ లు ఎగరేయడం ఇప్పుడు ఎం దుకులే. మే నెల నుండి కాలర్ ఎగరేద్దాం అని చెప్పాడు. దాంతో ఈ మూవీ జూనియర్ ఎన్టీఆర్ తోనే ఉంటుందని చెప్పకనే చెప్పేసాడు నాగవంశీ. అన్ని అనుకున్నట్టు జరిగితే 2027 ఫిబ్రవరి లేదా మార్చిలో ఎన్టీఆర్ - త్రివిక్రమ్ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది.

మహేష్-రాజమౌళి సినిమాలో సరికొత్త టెక్నాలజీ..?





దిగ్గజ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. SSMB%29 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మహేశ్ - రాజమౌళి కాంబోలో ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ని ఈ ఏడాది నవంబర్‌లో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. గ్లోబ్ ట్రాటర్‌ని పరిచయం చేయబోతున్నట్లు తెలిపింది. అయితే ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి ఒక సాలిడ్ వార్త ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ సినిమాలో రాజమౌళి బ్లూ-స్క్రీన్ టెక్నాలజీని ఉపయోగించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మొదట ఈ సినిమా షూటింగ్‌ను కెన్యాలోని నేషనల్ పార్క్‌లలో చేయాలని చిత్రబృందం ప్లాన్ చేసుకున్న విషయం తెలిసిందే. ఇందుకోసం రాజమౌళి కూడా అక్కడి లోకేషన్‌లను జల్లెడ పట్టి వచ్చాడు. అయితే ప్రస్తుతం కెన్యాలో నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఈ ప్లాన్ మారినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం, రాజమౌళి కెన్యాకు బదులుగా టాంజానియాలోని సెరెంగెటి అడవుల్లో షూటింగ్ చేయాలని నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు ఈ చిత్రంలో బ్లూ-స్క్రీన్ టెక్నాలజీని ఉపయోగించి ఆఫ్రికా అడవులను గ్రాఫిక్స్ ద్వారా రూపొందించబోతున్నట్లు సమాచారం. అయితే ఈ రెండు విషయాలపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

శరీరాకృతి ఎప్పుడూ ఒకేలా ఉండదు..



మహిళలశరీరాకృతి ఎప్పుడూ ఒకేలాఉండదని,ఐదేళ్లకు ఓసారి మార్పులు జరుగుతుంటాయని ప్రముఖ నటి తమన్నా భాటియా పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ఒకే శరీరాకృతితో కనిపించలేమని ఆమె వివరించారు. బరువు తగ్గేందుకు ఇంజెక్షన్లు వాడుతున్నారంటూ తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పదిహేనేళ్ల వయసు నుంచే తాను నటిస్తున్నానని తెలిపారు. అప్పుడు ఎలా ఉన్నానో ఇప్పటికీ అలాగే ఉన్నానని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అయితే, సినిమాల్లోని పాత్రల కోసం ఒక్కోసారి బరువు పెరగడం, మరోసారి తగ్గడం చేయాల్సి వస్తుందని తమన్నా వివరించారు. చిన్న వయసులోనే సినిమాల్లోకి వచ్చానని, కెమెరాతో తన ప్రయాణం సాగుతోందని చెప్పారు. ఇందులో దాచిపెట్టడానికి ఏమీలేదన్నారు. చిరంజీవి సినిమాలో ఐటెం సాంగ్..!: ఇటీవల కాలంలో తమన్నా స్పెషల్ సాంగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారారు. ఆమె నటించిన 'కావాలయ్య', 'డా డా డాస్' వంటి పాటలు షేక్ చేశాయి. ఇప్పుడు అదే జోరుతో చిరంజీవి సినిమాలో కూడా మాస్ ఆడియన్స్‌కు అదిరిపోయే కిక్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. చిరంజీవి లేటెస్ట్ మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు'లో స్పెషల్ సాంగ్ ఉందనుందని, అందులో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా మెగాస్టార్‌తో కలిసి స్టెప్పులేయనున్నారని సమాచారం.

మీనాక్షి చౌదరి అందాల మాయ



గ్లామరస్ లుక్‌లు ఆమెకు కొత్తకాదు కానీ, ఈసారి మాత్రం మీనాక్షి చౌదరి చూపిన అటిట్యూడ్ చూస్తే ఏవరికైనా వావ్ అనిపించకమానదు. బ్లాక్ షైనీ డ్రెస్‌లో ఆమె చేసిన ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కాస్త బోల్డ్‌గా కనిపించిన మీనాక్షి స్టైలింగ్‌లోని ఫినిషింగ్, హేర్ డూ, మేకప్ అన్నీ కూడా పర్ఫెక్ట్ అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఫ్రెంచ్ మ్యూజిక్‌కి స్టయిలిష్‌గా పోజులిచ్చిన ఈ ఫోటోలు యువతను ఆకర్షిస్తున్నాయి. మెడ దగ్గర నుండి స్లీవ్‌కు లూప్ లా డిజైన్ చేసిన డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏంటంటే, ఆమె కళ్ల లుక్స్, కెమెరాకి ఆమె ఇచ్చిన లుక్స్‌లో కనిపించిన కాన్ఫిడెన్స్, ఫెమినిన్ గ్రేస్ అన్నీ కలిసి ఫోటోషూట్‌ను లెవెల్ మీదకు తీసుకెళ్లాయి.

ఎట్టకేలకు అసలు విషయం బయటపెట్టిన సింగర్



బాలీవుడ్ హాట్ బ్యూటీ దిశా పటానీ మళ్ళీ వార్తల్లో నిలిచింది. ఈసారి తన సినిమాల కంటే వ్యక్తిగత విషయాల వల్లనే నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. టైగర్ ష్రాఫ్‌తో లాంగ్ రిలేషన్‌షిప్‌కు బ్రేక్ పడిన తర్వాత, ఈ భామ పంజాబీ పాప్ సింగర్ తల్విందర్ సింగ్‌తో ప్రేమలో ఉందంటూ గత కొన్ని రోజులుగా బాలీవుడ్ మీడియా కోడై కూస్తోంది. కృతి సనన్ సోదరి నుపుర్ సనన్ పెళ్లి వేడుకల్లో దిశా, తల్విందర్ జం టగా సందడి చేయడంతో ఈ పుకార్లు షికారు చేశాయి. వీరిద్దరూ కలిసి దిగిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడి యాలో వైరల్ అవ్వడంతో, దిశా కొత్త ప్రియుడు ఇతడేనంటూ నెటిజన్లు ఫిక్స్ అయిపోయారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న తల్విందర్ సింగ్ (ఎజీశ్రీలితినిటవతీ ఞతినిణష్ట)ఈ వార్తలపై ఘాటుగానే స్పందించాడు. "మాపై ఇంత త్వరగా అందరి దృష్టి పడుతుందని ఊహించలేదు. మేం ఒకరినొకరు పరిచయమై కొద్ది కాలమే అవుతోంది. ప్రస్తుతం ఒకరి గురించి ఒకరం తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నాం. ఇలాంటి పుకార్ల వల్ల వచ్చే ఒత్తిడిని మేం కోరుకోవడం లేదు. మా మధ్య ఉన్నది కేవలం స్నేహం మాత్రమే. దయచేసి తప్పుడు వార్తలు ప్రచారం చేయకండి" అని తల్విందర్ స్పష్టం చేశాడు.అయితే, ఇంటర్వ్యూ చివరలో యాంకర్ అడిగిన ఓ ప్రశ్నకు తల్విందర్ ఇచ్చిన సమాధానం ఇప్పుడు మరింత ఆసక్తికరంగా మారింది. "మీకు ప్రేమపై నమ్మకం ఉందా?" అని అడగ్గా.. "నేను ప్రతిరోజూ ప్రేమిస్తూనే ఉంటాను, ఇప్పుడు కూడా ప్రేమిస్తున్నాను" అంటూ నవ్వుతూ బదులిచ్చాడు. దీంతో అతను దిశాను ఉద్దేశించే ఈ కామెంట్స్ చేశాడా? అనే చర్చ మళ్ళీ మొదలైంది. కొంతమంది ట్విస్ట్ అదిరిపోయిందని అంటున్నారు.